www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వుల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 7 | 13-11-2023 | పుటలు : 4





## దివ్వెల సవ్వడి

పంచినకొద్దీ తరగకపోగా పెరిగేవి ఈ భూమ్మీద రెండే ఉన్నాయి. ఒకటి అక్షరం. రెండోది దీపం.
ఒక దీపంతో వేలాది దీపాలను వెలిగించవచ్చు. దాని వెలుతురు తరగదు. అక్షరాలను పంచే కొద్దీ పదునుతేలుతాయి. చీకట్లను తిట్టుకుంటూ కూర్చోవద్దు, చిన్న దీపం వెలిగించమంటాడు ఖలీల్ జిబ్రాన్. దీపం జ్ఞానానికి సంకేతం.

ఈ నవ్య దీపావళి శుభవేళ దివ్వెలను, అక్షర దీపాలను వెలిగించి సర్వత్రా కాంతిని నింపుదాం! అందరికీ దీపావళి శుభాకాంక్షలు!!

# సౌత్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌ను విజయవంతం చేద్దాం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డిసెంబర్ 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆల్ ఇండియ సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 - 24 విజయవంతంగా నిర్వహించాలని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. గురువారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. స్పోర్ట్స్ బోర్డ్ చైర్మన్ వీసీ ఆచార్య కె.పద్మరాజు, ట్రెజరర్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, సెక్రటరీ డా. బి.రామ్ గోపాల్, స్పోర్ట్స్ బోర్డ్ మెంబర్, ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.భాస్కర్ రామ్, స్పృహ అలుమ్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర నాగేంద్ర కిషోర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు హాజరయ్యారు. డిసెంబర్ 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియ సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 - 24 కు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ప్రతిష్టాత్మకంగా ఆల్ ఇండియ సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ 2023 - 24 కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పాండిచేరి, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, గోవా వంటి ప్రాంతాలలోని సుమారు 100 యూనివర్సిటీల నుండి 200 టీమ్స్ పాల్గొంటారని చెప్పారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే క్రీడాకారులకు అవసరమైన వసతులు కల్పించే విధంగా తగిన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో తొలిసారిగా నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయ జాతీయ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని తెలియజేసారు. విశ్వవిద్యాలయానికి ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అనుబంధ కళాశాలలు, గోదావరి జిల్లా ప్రముఖులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనిపై భాస్కరరామ్ స్పందిస్తూ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థిగా, క్రీడాభిలాషిగా, రోటీరియన్‌గా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అనంతరం యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి భాస్కరరామ్ క్రికెట్ బ్యాట్ లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఫిసికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు పాల్గొన్నారు.



యూనివర్సిటీకి క్రికెట్ బ్యాటింగ్ బహుకరిస్తున్న భాస్కరరామ్





అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క!
లక్ష మెదళ్ళకు కదలిక!!

- కాళోజీ



## ఏ.యు. అలుమ్ని మీట్

ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీని నాక్ కమిటీ సందర్శించింది. ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు ఆయా యూనివర్సిటీలలో వీసీలుగా పనిచేసిన చేస్తున్న వారిని ఆహ్వానించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల అపూర్వకలయిక దృశ్యం.



# సెపక్ తక్రా గేమ్‌లో నన్నయ విద్యార్థికి కాంస్య పతకం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సి.ఎస్.ఈ సెకండియర్ విద్యార్థి తంగెళ్ళ షణ్ముఖ శ్రీవంశీ నేషనల్ గేమ్స్ సెపక్ తక్రా లో కాంస్య పతకాన్ని సాధించారని వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు. మంగళవారం యూనివర్సిటీ వీసీ కార్యలయంలో వీసీ పద్మరాజు షణ్ముఖ శ్రీవంశీ కి కాంస్య పతకాన్ని ధరింప చేసి అభినందించి వివరాలను తెలియజేసారు. గోవాలో అక్టోబర్ 30 నుండి నవంబర్ 3వ తేదీ వరకు జరిగిన 37వ నేషనల్ గేమ్స్ లో సెపక్ తక్రా గేమ్ రెగ్ ఈవెంట్ లో నన్నయ యూనివర్సిటీ విద్యార్థి తంగెళ్ళ షణ్ముఖ శ్రీ వంశీ కి కాంస్య పతకం రావడం ఆనందంగా ఉందన్నారు.నేషనల్ గేమ్స్ సెపక్ తక్రాలో 11 సంవత్సరాల తరువాత ఆంధ్రప్రదేశ్ కు మెడల్ వచ్చిందని, దీనిలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థికి మెడల్ రావడం హర్షనీయమన్నారు. వంశీ ఇప్పటివరకు 8 నేషనల్ గేమ్స్ ఆడాడని, చాలా కష్టమైన సెపక్ తక్రా గేమ్ లో స్ట్రైకర్ గా వంశీ విశేష ప్రతిభ కనపరిచి మెడల్ సాధించాడని కొనియాడారు.

గ్రామీణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన శ్రీవంశీ ని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, ఆంధ్రప్రదేశ్ సెపక్ తక్రా అసోసియేషన్ వారిని వీసీ అభినందించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాగణంలో సెపక్ తక్రా గేమ్ కోర్టును ఏర్పాటు చేసి అందుబాటులోనికి తీసుకువస్తామన్నారు. గోదావరి జిల్లాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వేదికగా నిలుస్తుందని తెలియజేసారు. సెపక్ తక్రాలో మరింత ప్రతిభ కనబరచి భవిష్యత్‌లో బంగారు పతాకాన్ని సాధించాలని వీసీ ఆకాంకించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ఎంతో కృషి చేసి నేషనల్ గేమ్స్ లో మెడల్ సాధించిన శ్రీవంశిని



నపక్ తక్రాలో మెడల్ సాధించిన శ్రీవంశి ని అభినందిస్తున్న వీసీ పద్మరాజు




మంచిమాట

# సంపాదకీయం



## తిమిరంతో సమరం

చీకటిని తిడుతూ కూర్చోవటంకన్నా చిన్న దీపాన్ని వెలిగించమని పెద్దలమాట. దీపమంటే కాంతి. వెలుగుని నింపమని అర్థం. చీకట్లో ఏది కలిసినా చీకటే.వెలుగులో ఏది
కలిసినా వెలుగే. దీపం ఒక ఆశ! జీవితం వెలుగుతో నిండాలని. దీపాన్ని వెలిగించే జాతి మనది. దీపం నిలబడి వెలుగుతుంది. నిశ్చలంగావెలుగుతుంది. కొన్నిసార్లు విస్తరిస్తుంది. కొన్నిసార్లు యోగ సాధనలోని మౌనిలా ఉంటుంది. దీపం ఏకాగ్రతకు చిహ్నం కూడా.

దీప కాంతిలోవెలుగునీడలను వర్ణించిన సందర్భాన్ని పురస్కరించుకొని "దీపశిఖా కాళిదాసు" అని సంబోధించారాయనను. నిలబడి వెలగటం అనే మాట చాలా గొప్పది. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా చలించకుండా నిలబడి ఎదుర్కొని జీవితాన్ని కొనసాగించటమనే సూచనను దీపం మనకిస్తుంది. వెలుగుతున్న కట్టెనో,కాగడానో తలకిందులు చేసిచూస్తే దాని జ్వాల పైకే చూస్తుంది. సన్మార్గంలో ఉన్న వ్యవస్థను, వ్యక్తిని,మేధావిని, ప్రతిభావంతులను తలక్రిందులు చేయాలని ప్రయత్నిస్తే దీపశిఖలా పైకి ఎదుగుతారే తప్ప తలవంచరు. దీపావళి వెలుగులు అందరికీ ఎలా ఆనందాన్ని కలిగిస్తాయో దీపశిఖలాంటి మనుషులు సమాజానికి వెలుగునిస్తారు. "ఎక్కడైతే మనిషి సగర్వంగా తలెత్తుకు తిరుగుతాడో ఆ స్వేచ్ఛా మార్గం వైపు నడిపించు తండ్రీ!"అని టాగోర్ మహాశయులు గీతాంజలి లో ప్రార్థించారు."తమసోమా జ్యోతిర్గమయ" చీకట్లోంచి వెలుగులోకి పయనిద్దామనే ఉపనిషద్వాక్యాన్ని సిద్ధార్థుడు తీసుకుని లోకహితాన్ని కోరుకున్నాడు.

పురాణగాథ నరకాసురవధ దీపావళికి భూమిక. యుగయుగాల నుంచి మనకు సంక్రమించిన సంప్రదాయం దీపావళి. "అగ్నిమీళేపురోహిత"మ్మన్న మాట దగ్గర నుంచి అగ్నిసాక్షిగా అనే ప్రమాణం వరకు అగ్ని, దీపం, వెలుగు మనిషి జీవితం నిండా నిండిపోయి ఉన్నాయి. నిరంతరం తిమిరంతో సమరమే! పగటిపూట సూర్యుడు, రాత్రిపూట దీపం వెలుగునింపే నిరంతర కర్తవ్యం. "దీపంజ్యోతి పరబ్రహ్మ!"
రాత్రివేళ ప్రమిదలు ప్రజ్వలించినట్లుగా మనలోని వెలుగులు నలుమూలలా ప్రసరించాలి. రాక్షసుని భయం పోయినట్లుగా చీకటి భయం పోవాలి. మనసు ముంగిళ్ళలో దీపావళి వెలుగు తోరణాలు శుభం పలకాలి. విజయోస్తు!



## నేషనల్ వర్క్ షాప్ బ్రోచర్ ఆవిష్కరణ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ వారు ఈ నెల 18 న నిర్వహిస్తున్న ఇండస్ట్రీ 4.0 మార్కెటింగ్ ట్రెండ్స్ అనే జాతీయ సదస్సు కరపత్రాన్ని ఎంఎస్ఎన్ క్యాంపస్ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ చేతుల మీదుగా డీసీఎంఎస్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ డి.అజయ్ రతన్ మరియు అధ్యాపకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డీసీఎంఎస్ డిపార్ట్మెంట్ కి ప్రోగ్రాం ని బాగా ఆర్గనైజ్ చేయవలసిందిగా సలహాలు మరియు సూచనలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అజయ్ రతన్ మాట్లాడుతూ ఇది ఒక జాతీయ స్థాయి కార్యక్రమం , ప్రస్తుతం ఉన్న మార్కెటింగ్ ట్రెండ్స్ గూర్చి కేఎల్ యూనివర్సిటీ మేనేజ్మెంట్ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ ఎం కిషోర్ బాబు ముఖ్య వక్తగా పాల్గొనున్నారని ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె. పద్మరాజు ముఖ్యఅతిథిగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ .జి .సుధాకర్ మరియు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతిశ్రీ అతిధులుగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని కాకినాడ చుట్టుపక్కల ఉన్న ఎంబీఏ మరియు ఎం కామ్ కోర్సులు గల కళాశాలలకు పంపిస్తామని తద్వారా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, అకాడమిక్ ఫ్యాకల్టీ పాల్గొనవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9 5 0 2 2 2 8 6 7 6 సంప్రదించవలసిందిగా లేదా అచ్చంపేట జంక్షన్ లో గల క్యాంపస్ కు వచ్చి రిజిస్టర్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎం.శ్రీరామరాజు, డా.కే.అనిలాంబిక, డా.ఎల్.మధు కుమార్,కే. మణికంఠేశ్వర్ రెడ్డి, వై.మనోజ్ దేవ, డా.ఈ.అప్పారావు, డా. పి.ఉమా రజిత తదితరులు పాల్గొన్నారు.



## ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ డి అజయ్ రతన్ సారథ్యంలో కాకినాడ సెజ్ జోన్ లో గల కాలేశ్వరి ఆయిల్ ఇండస్ట్రీస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ రిఫైనరీలో వాడే వివిధ రకాల ముడి పదార్థాలను, అలాగే నూనె శుద్ధి కర్మాగారంలో వాటి యొక్క ప్రక్రియలను, వాటి నుండి వచ్చే వ్యర్థాలతో బయోఫ్యుయల్స్ ఏ విధంగా తయారు చేస్తారు వాటి యొక్క ప్యాకేజింగ్ మరియు మార్కెటింగ్ అంశాలను విద్యార్థులు తెలుసుకున్నారు. కాళేశ్వరి యాజమాన్యం నుండి హెచ్ ఆర్ మేనేజర్ లక్ష్మణ్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ అలాగే యూనివర్సిటీ అధ్యాపకులు మనోజ్ దేవా, డా.అప్పారావు, డా.శ్రీదేవి, డా.రజిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాత



జవహర్ లాల్ నెహ్రూ గారు 1889వ సంవత్సరంలోనవంబర్ 14 న జన్మించారు. ఈ రోజున బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. భారత స్వాతంత్ర పోరాట యోధుడు భారతదేశ మొట్టమొదటి ప్రధాని అని మనందరికీ తెలిసిన విషయమే. ఈయన దేశానికి చేసిన కృషి వెలకట్టలేనిది.

1929లో లాహెూర్ కాంగ్రెస్ సభలో మొదటిసారిగా దేశానికి సంపూర్ణ స్వరాజ్ కావాలని కోరారు ఈ విప్లవాత్మక మార్పుకు కారకుడు ఆ సభలో పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్యం ప్రకటించే ముందు లార్డ్ మౌంట్ బాటెన్ ఒక ప్లాన్ నీ ముందుకు తెచ్చాడు. ఆ ప్లాన్ ప్రకారం ప్రోవిన్స్ అంటే రాష్ట్రాల వారిగా స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తారు. భారత రాజ్యాంగ సభలో చేరటం చెరకపోవటం వారి ఇష్టం. ఈ ప్లాన్ ని తీవ్రంగా వ్యతిరేకించి నెహ్రూ దేశం ముక్కలు అవ్వకుండా చూశారు. స్వాతంత్రం లభించిన తర్వాత దేశంలో ప్రజాస్వాంక విలువలు పెంపొందించడానికి లౌకికవ్యవస్థ పటిష్టమవటానికి సామాజిక న్యాయం, సామ్యవాద భావాలు వికసించడానికి కృషిచేసిన వ్యక్తిగా నెహ్రూ పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. మన దేశంతో పాటు ఆ కాలంలో అనేక దేశాలు వలస పాలకుల సంకెళ్లలు తెంచుకున్న అనేక దేశాలు ప్రజాస్వామిక వ్యవస్థలతో ప్రారంభమై కొన్ని రోజులకే నియంత్రత్వ విధానాల్లోకి జారుకున్నాయి ఇండోనేషియా, పాకిస్తాన్, ఆఫ్రికా దేశాలు, ఉదాహరణగా చెప్పవచ్చు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ప్రజాస్వామ్యం లౌకిక విధానాలు మన దేశంలో నిలబడి ఉండటానికి నెహ్రూ గారు వేసిన పునాదులే కారణం అని చెప్పవచ్చు. నెహ్రూ గారు ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో వాజ్ పెయి గారు నెహ్రూ గారి విధానాలను వ్యతిరేకిస్తూ ఉండేవారు. ఒకసారి ఓ విదేశీ దౌత్యవ్యాప్తకు వాజ్ పేయి గారిని పరిచయం చేస్తూ ఈ యువకుడు భవిష్యత్తులో ప్రధాని అవుతాడు అని చెప్పారు. నెహ్రూ గారిని విమర్శించే చూసి మురిసి పోయేవారు. ఇప్పటిలా ప్రశ్నించే గొంతులను అణచివేయలేదు. అందుకేనేమో వాజ్ పేయి ప్రధాని అయ్యారు. స్వాతంత్ర్య ప్రకటనకు కొన్ని గంటల ముందు ఆయన ప్రసంగం చారిత్రాత్మకమైన దిగా చెప్పవచ్చు. నీ ప్రసంగంలో నెహ్రూ గారు పేదరికన్ని, అసమానతలను, ప్రారదోలాలి ప్రతి ఒక్క కంటిలో ఉన్న కన్నీటి చక్కని తుడిచేయాలి భారతదేశం కోసం ,ప్రపంచ మానవాళి కోసం మనం కన్న కలల్ని నిజం చేసుకోవడానికి నిరంతరం కృషి చేయాలి. అంటూ ఉద్దేశపూరితమైన ఉపన్యాసం ఇచ్చారు. అంబేద్కర్ గారు రూపొందించిన భారత రాజ్యాంగంలో ఈ అభిప్రాయాలు ప్రతిభంభించాయి తొలి రోజులలో తీవ్రమైన ఆహార కొరత ను ఎదుర్కొంటున్న మన దేశం హరిత విప్లవాన్ని సాధించడం కోసం అవసరమైన భూమికను నెహ్రూ సిద్ధం చేశారు. నాగార్జునసాగర్ వంటి పెద్ద పెద్ద సాగర్లను భారీ బహుళర్ధక ప్రాజెక్టులను నిర్మించారు. ఇప్పుడు ప్రపంచంలోనే గొప్ప గొప్ప %ఎ.వ.శీ% గా పనిచేస్తున్న భారతీయుల వంటి వారికి విద్యా బుద్దులు చెప్పిన ఐ ఐ టీ లు, ఐ ఐ ఎం లు, ఎయిమ్స్ స్థాపకుడు నెహ్రు హెూమ్ జే బాబా,విక్రమ్ సారభాయ్, సి. డీ దేస్ముఖ్ , భట్నాగర్ వర్గీస్ కురియన్ ల వంటి మేధావులను ప్రోస్తాహించి వారి కృషి తో దేశానికి అభివృద్ధి భాటలు వేసిన దర్శనికుడు మన నెహ్రూ ఇస్రో వంటి ప్రతిష్ట త్మక పరిశోధన సంస్థలను ఈయన కాలం లోనే స్థాపించారు. నెహ్రూ రూపొందించిన పంచవర్ష ప్రణాళిక లు అభివృద్ధిని క్రమబద్ధం నిలబెట్టయి ఇది అభివృద్ధికి టైమ్ టేబుల్ వంటిధిగా వర్ణించవచ్చు . నెహ్రూ ఎన్నో మిశ్రమ ఆర్థిక పరిశ్రమల ను స్థాపించారు ఈయన ఆధునిక భారత నిర్మాణనికి రాళ్ళు ఎత్తిన కులిలలో మొదటి వాడు దేశాన్ని అభివృద్ధి అనే పట్టాలు ఎక్కించిన వారు ప్రజాస్వామ్య వ్యవస్థ పతనం అవ్వకుండా కాపాడిన వ్యక్తి లౌకిక భావనను సమాజం గుండెల నిండా నింపిన వ్యక్తి నెహ్రూ సమత భావాలకు జైజైలు పలికారు బాలలను ప్రేమించి “నేటి బాలలే రేపటి బాధ్యత గల పౌరులు “అంటూ ఉండేవారు. ఆయన కాలంలో పెద్ద పెద్ద విగ్రహాలు పెట్టించా లేకపోవచ్చు కానీ ప్రపంచ కార్పొరేట్ రంగాన్ని ఏలుతున్న మేధావు లను తయారుచేసిన ప్రతిష్టాత్మకమైన విద్యాలయాలను స్థాపించిన వారు, నెహ్రూ గారు పెద్ద పెద్ద దేవాలయాలను నిర్మించలేకపోవచ్చు కానీ ఆధునిక దేవాలయ నిర్మాణానికి ఆధ్యుడు. చాందస్తవాదులకు నెహ్రూ భద్ర విరోధి గా చెప్పవచ్చు శాస్త్ర శాస్త్రీయ ఆలోచన విధానాలకు సైంటిఫిక్ విధానాలకు కేరాఫ్ అడ్రస్ పండిట్ నెహ్రూ.

పండిత నెహ్రూ ప్రస్తావనలేని స్వాతంత్ర్య భారత ప్రస్థానాన్ని వినిపించ గల నాయకులు వచ్చి ఉండవచ్చు ఏమో కానీ “చాచా “కోటు పై ఉన్న గులాబీని చించేయవచ్చేమో కానీ ఎందరో అభిమానుల ఎదలో ఉన్న ఎర్రని గులాబీలను తొలగించ లేరు కదా ఎందుకంటే ఆయన నవ భారత నిర్మాత.

**- దీప్తి,**
**పొలిటికల్ సైన్స్, బి.ఎడ్,**
ANUR.



# గూడెం ఫార్మసీ విద్యార్థులకు అభినందనలు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, ఫార్మసీ విభాగం రెండవ సంవత్సరం విద్యార్థులు శిరీష, హైందవి మరియు కీర్తి లు కె.జి.ఆర్.ఎల్. కళాశాల భీమవరంలో జరిగిన జాతీయ సదస్సులో “ఫార్మసిస్టల పాత్ర”పై పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలో రెండవ బహుమతిని సాధించారు. ఈ మెరకు క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.అశోక్, డిపార్ట్మెంట్ కోర్స్ కోఆర్డినేటర్ ఎస్.లిఖితతో పాటు ఫార్మసీ డిపార్ట్మెంట్ అధ్యాపకులు విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ అత్యుత్తమ విజయానికి దారితీసిన విద్యార్థుల అంకితభావం, కృషి మరియు ఆదర్శప్రాయమైన పనితీరును ప్రశంసించారు. డిపార్ట్మెంట్ కోర్సు సమన్వయకర్త ఎస్ లిఖిత మరియు డా.హీరా బట్టు, డా. సురేంద్ర, శ్రీ నిత్యానంద్, శ్రీమతి పి.అరుణ మరియు విద్యార్థులు శిరీష, హైందవి, కీర్తి ల కృషికి అభినందనలు తెలిపారు.

# నేటి బాలలే రేపటిపౌరులు




## (నవంబర్ 14 బాలల దినోత్సవం)

బాల్యం ఒక వరం.”నేటి బాలలే రేపటి పౌరులు”.
రేపటి నవ సమాజ నిర్మాణానికి బాల్యం ఒక పునాది.బాల్యం అనేది వికసించాలి.బాల్యం నాశనం అయితే భవిష్యత్ అంధకారమవుతుంది. బాల్యం తప్పుదారిన పడితే ఆ ప్రభావం జీవితాంతం ఉంటుంది. చిరుప్రాయంలో అలవాటు చేసుకునే సద్గుణాలే యుక్తవయసు సజావుగా సాగడానికి ఆసరాగా నిలుస్తాయి. కాబట్టి బాల్యం మాడిపోకూడదు. బాల్యాన్ని వికసింపజేయాలి. బాల్యంలో ఏర్పడే మానసిక ఎదుగుదల,వికాసానికి ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కోవడానికి మార్గ నిర్దేశికులుగా ఉపాధ్యాయులు వ్యవహరించాలి.

నేటి బాలల దినోత్సవం కేవలం మొక్కుబడి గానే కొనసాగుతూ ఉండడం దురదృష్టకరం.ఎలాంటి సందేశాలు,ఆలోచింపజేసే కృత్యాలు లేకుండా మొక్కుబడిగా సాగే ఈ బాలల దినోత్సవాలు వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదు.జవహర్లాల్ నెహ్రూ బాలల వికాసం వలన దేశ సౌభాగ్యం సాధ్యమవుతుందని ఆశించారు.బాలలే భావితరాలకి కాంతి రేఖలని చెప్పారు. కాబట్టి బాలల వికాసమే రేపటి అభివృద్ధికి సోపానం అవుతుంది. పిల్లలకు చక్కని ప్రవర్తన, క్రమశిక్షణ చిన్నప్పటి నుంచి అలవాటు చేయాలి. స్వార్థం, అవకాశవాదం, అసూయ వంటి లక్షణాలకు దూరంగా పెంచాలి. విద్యార్థుల మంచి ప్రవర్తన తల్లిదండ్రుల మీద విద్యాదాతలైన ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉంటుంది. పిల్లలకి ఆటపాటలకు దూరంగా కేవలం ర్యాంకులు సాధించేందుకు అన్నట్టుగా పెంచుతున్నారు. దీనివల్ల వారిలో ఒత్తిడి పెరుగుతుంది. దీనివల్ల చాలా మంది పిల్లలు మానసిక అనారోగ్యానికి గురవుతున్నారు.

కోవిడ్ సంక్షోభం బాల్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. ఆటలు లేవు,పాటలు లేవు, స్నేహితులతో కబుర్లు లేవు. దీనివల్ల పిల్లలు ఒంటరితనాన్ని గురవుతున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల్లోని అభిరుచులను ప్రోత్సహించాలి. దీనివలన వివిధ రంగాల్లో వారు రాణించగలుగుతారు. బాలల దినోత్సవం అంటే పండుగ కాదు బాధ్యత అని గుర్తించాలి.

**- బి.సుశాంత్ కుమార్**






మీదే మీదే సమస్త విశ్వం!
మీరే లోకపు భాగ్యవిధాతలు! మీకోసమే ఈ ప్రభావిభాతమ్ము!!

**నెహ్రూ జయంతి**
**బాలల దినోత్సవ శుభాకాంక్షలు!!**

# పుస్తకం

## అడుగుజాడ - గురజాడ

దేవుళ్ళూ దేవతలూ,
మహరాజులూ వారి గాథలు,
అంతఃపుర కాంతలూ వారి విరహాలూ,
అలౌకికమైన తావుల్లో ఉన్నత వర్గం సేవలో తరిస్తున్న సాహిత్యాన్ని
ఈడ్చుకొచ్చి అతి సామాన్యుల ఇంటి ముంగిట్లో నిలబెట్టిన వైతాళికుడు గురజాడ.
కాదు కాదు ఆధునిక సాహిత్యానికి అడుగుజాడ!


‘ముత్యాల సరాలు’ కావవి ఛాందసాల మూఢత్వాల చిక్కని తిమిరాలలో చిక్కుకున్న జాతి పాలిట దీప కళికలు

మేలిమి బంగరు మెలతల్లారా
అంటూ మొదలై
దుర్గను చేరెను పూర్ణమ్మ!
అంటూ ముగిసే పూర్ణమ్మ
ఎంతటి కల్లోలాన్ని రేపుతుందనీ హృదయంలో

“పట్టమేలే రాజు పోయెను
మట్టి కలిసెను కోట పేటలు
పదం పద్యం పట్టి నిలిచెను కీర్తులపకీర్తుల్ “
ఏ వీరగాథకు తీసిపోతుంది ‘కన్యక’

ఇక ‘దేశభక్తి’ గేయం.
ఒక ప్రాంతానికో ఒక జాతికో కాదు విశ్వ మానవాళి గొంతెత్తి పాడ తగిన అంతర్జాతీయ దేశభక్తి గేయమిది.

‘దిద్దుబాటు’ కేవలం ఓ మగని ప్రవర్తనలో వచ్చిన మార్పే




కాదు
ఆధునిక కథా సాహితీ గమనాన్ని మార్చిన చుక్కాని .

‘కన్యాశుల్కం’ కేవలం ఓ నాటకం మాత్రమే కాదు. సంక్లిష్టమైన మానవ మనస్థత్వాన్ని ఎరుకపరచే పాఠ్యం గ్రంథం.

ఆఖరిగా ఒక్క మాట “ గురజాడ అంటే ఒకానొక వ్యక్తి పేరు అనుకునేరు. కల్లోల కడలిలో తీరం కానక తిరుగులాడుతున్న తెలుగు సాహితీ నౌకను తీరం చేర్చిన దీప స్తంభం!!”
ఇంకా గురజాడను చదవని వాళ్ళెవరైనా ఉంటే చదివి తీరాలి. వారి సమగ్ర సాహిత్యాన్ని ఒక సంపుటిగా తీసుకొని రావటం సంతోషదాయకం.

**- రత్నాజయ్ (పెద్దాపురం)**

# కరెంట్ అఫైర్స్




## GEOGRAPHY

1). కర్కటరేఖకు అతి దగ్గరగా వున్నా పట్టణం...

Ans: **కోల్‌కతా**

2). ప్రపంచంలో అతి పొడవైన హిమనీనదం సియాచిన్. ఇది ఏ పర్వత శ్రేణిలో ఉంది....

Ans: కారకోరం

3). ఇసుక, గ్రావెల్, కంగ్లామరేట్ లాంటి తృతీ య మహాయుగానికి చెందిన అవక్షేప శిలలతో ఏర్పడిన పర్వత శ్రేణులు ఏవి....

Ans: **శివాలిక్ కొండలు**

4). ప్రాచీన కాలంలో ఏర్పడిన ఒండలి మైదానాన్ని ఏమంటారు.....

Ans: **భంగర్**

5). 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక జనసాంద్రత ఉన్న జిల్లా ఏది....

Ans: **నార్త్ ఈస్ట్ ఢిల్లీ**

6). మీనా' జాతికి చెందిన తెగల వారు ఏ రాష్ట్రంలో అధికంగా నివసిస్తున్నారు...

Ans: **రాజస్థాన్**

7). పులిచింతల ప్రాజెక్టు ఎవరి పేరుతో నిర్మించారు....

Ans: **కె.ఎల్.రావు**

8). 49వ సమాంతర రేఖ ఏయే దేశాలను విడదీస్తుంది...

Ans: **అమెరికా- కెనడా**

9). ఏ పరిశ్రమ అత్యధిక ఉద్యోగితను కలిగిస్తుంది....

Ans: **వస్త్ర పరిశ్రమ**

10). సబాయి, సలాయి గడ్డి ఏ ప్రాంత అరణ్యాల్లో పెరుగుతున్నది....

Ans: **తెరాయి ప్రాంతం**

11). మెట్టూరు జల విద్యుత్ కేంద్రం' ఏ నదిపై ఉంది....

Ans: **కావేరి**

12). భారతదేశంలో అత్యల్ప నీటిపారుదల సాంద్రత ఉన్న రాష్ట్రం ఏది....

Ans: **మిజోరాం**

13). మహదేవ్ కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి....

Ans: **మధ్యప్రదేశ్**

14). మానవ జనాభా 'గుణమధ్యమం' (జియోమెట్రిక్) రేటులో పెరుగుతుండగా,వనరులు మాత్రం'అంకమధ్యమం' (అర్థమెటిక్) రేటులో పెరుగుతున్నాయని తెలిపిన శాస్త్రవేత్త ఎవరు....

Ans: **మాల్థస్**

15). 'ప్లయాలు' అంటే ఏమిటి....

Ans: **ఉప్పునీటి సరస్సులు**

16). కార్గిల్ కొండలు ఏ శ్రేణిలో ఉన్నాయి...

Ans: **జస్కార్ శ్రేణి**

17). క్రమక్షయ మైదానాలకు ప్రసిద్ధి చెందిన హిమాలయ పర్వత శ్రేణి ఏది.....

Ans: **అసోం హిమాలయాలు**

18). పాలపుంత అనే నక్షత్ర వీధిలో సూర్యుడు ఒక నక్షత్రమని పేర్కొన్నవారు....

Ans: **హబుల్**

19). సాల్ అరణ్యాలు ఏ రాష్ట్రంలో వున్నాయి....

Ans: **మధ్య ప్రదేశ్**

20). టెరిషరీ భౌమ్య యుగానికి చెందిన బొగ్గు నిల్వలు భారతదేశంలో ఏ ప్రాంతంలో ఉన్నాయి....

Ans: **ఈశాన్య భారతదేశం**

21). కోకింగ్ బొగ్గు ప్రధానంగా దేశంలో ఎక్కడ లభిస్తుంది.....

Ans: **ఝరియా**

22). భారతదేశంలో నీటి ముంపు వల్ల అతి పెద్ద దుర్ఘటన జరిగిన బొగ్గుగని....

Ans: **చస్నాలా**

23). ప్రపంచంలో కెల్లా అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రంగా రూపొందిన భారతీయ నగరమేది...

Ans: **జామ్‌నగర్**

24)ఈశాన్య భారతదేశంలో యురేనియం ఖనిజం ఎక్కడ లభిస్తుంది....

Ans: **ఖాసీ కొండలు**

25). ప్రపంచంలో అత్యధికంగా మోనజైట్ నిల్వలు కలిగి ఉన్న దేశం.....

Ans: **భారతదేశం**

## INDIAN HISTORY

1). సింధు ప్రజలు స్వదేశీ వర్తకాన్ని చేయుటకు ఉపయోగించిన ఎడ్లబండ్లను ఏమంటారు ?

Ans: **ఎక్కా**

2). వాయువ్య భారతంలో రైల్వేలైన్లు నిర్మిస్తున్నప్పుడు 1920లో బయటపడిన నాగరికత ....

Ans: **సింధు**

3). సింధు ప్రజలు ఏ ఋతుపవన కాలంలో పంటలు వేసేవారు....

Ans: **ఈశాన్య ఋతుపవనాలు**

4). సింధు ప్రజలు పవిత్రంగా పూజించిన పక్షి ....

**%ూఅం%: పావురం**

5). సింధు నాగరికతలో వర్ధిల్లిన పరిశ్రమలలో ఒకటైన పూసల పరిశ్రమకు అత్యంత ప్రముఖ కేంద్రం .....

Ans: **బనవాలి**

6). భరత వంశానికి చెందిన సుధాముడు, పురు వంశానికి చెందిన పురుకుచ్ఛ మధ్య జరిగిన యుద్ధం ఏది ....

Ans: **దశరాజ గణయుద్ధం**

7). మహిళల సమస్యలకు సంబంధించి సలహాలు ఇచ్చేది ....

Ans: **విధాత**

8). వర్ణాశ్రమ ధర్మాలను మొదట పేర్కొన్న బ్రాహ్మణం ...

Ans: **ఐతరేయ బ్రాహ్మణం**

9). రుగ్వేదంలో ప్రస్తావించబడిన అతిముఖ్య జంతువు ....

Ans: **సింహం**

10). చరిత్రకారులు క్రాకింగ్ ఆఫ్ ఫ్రాగ్స్ అని వర్ణించినది ....

Ans: **రుగ్వేదం**

11). మహావిభాష శాస్త్రమును రచించింది ఎవరు ....

Ans: **వసుమిత్రుడు**

12). బుద్ధుని బోధనలకు ఆకర్షితురాలై సన్యాసిగా మారిన ప్రముఖ నాట్యగత్తె ఎవరు ....

Ans: **అమ్రపాలి**

13). శుంగుల చేత అభివృద్ధి పరచబడిన స్థూపం ఏది ...

Ans: **బార్హుత్**

14). పాటలీపుత్ర దుర్గమును నిర్మించింది ఎవరు ...

Ans: **అజాతశత్రువు**

15). బుద్ధునికి "యోగాభ్యాసం" నేర్పిన గురువు ఎవరు ...

Ans: **రుద్రలీ రామపుత్ర**

16). మౌర్యుల కాలంలో "వ్యవసాయ శాఖ" ను ఏమని అనేవారు ....

Ans: **సీతశాఖ**

17). అశోకుడి శాసనాన్ని ఈ క్రింది వాటిలో దేనిలో పన్నుల వివరణ ప్రస్తావితమైంది ...

Ans: **రుమిన్?డిమో శాసనం**

18). 'కంఠక శోధన' దీనికి సంబంధించినది....

Ans: **న్యాయవ్యవస్థ**

19). అశోకుడు నిర్మించిన పట్టణం....

Ans: **శ్రీనగర్**

20). భారతదేశాన్ని ప్రశస్తమైన రత్నగర్భ అని వర్ణించింది ....

Ans: **ప్లీని**

21). ధర్మ సూత్రములు, అర్థశాస్త్రం మరియు కామ సూత్రాలు ఎందులో ప్రస్తావించబడ్డాయి ....

Ans: **తిరుక్కురల్**

22). "పెరిప్లస్" గ్రంథ కర్త పేర్కొన్న పదుకె అనే రేవు పట్టణం ఇప్పుడు ఇలా పిలుస్తారు ....

Ans: **అరికమేడు**

23). కుషాణుల యుగంనాటి తూనికలు, కొలతలను ప్రస్తావించిన శాసనం ....

Ans: **మధుర శాసనం**

24). గొప్ప వైదిక మతాభిమాని అయిన పాండ్య రాజు ....

Ans: **నెడుంజెళియన్**

25). కళింగను జయించిన నంద వంశ చక్రవర్తి ఎవరు ....

Ans: **మహా పద్మనందుడు**

**- డా. శ్రీధర్,**
**అక్వాకల్చర్ డిపార్ట్మెంట్,** ANUR.